క్లుప్తంగా

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు ద్యాప కృష్ణారెడ్డి, సంగి వేణుగోపాల్, సంగి బాలకృష్ణ, ఇమ్మడి దశరథ గుప్తా, నర్సింహ రెడ్డి, రాజరత్నం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన కోలాట బృందం కళాకారులకు అదే గ్రామానికి చెందిన మొరిగాల ఉపేందర్ గౌడ్ సమకూర్చిన చీరలను ఆదివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, నాయకులు ద్యాప కృష్ణారెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, దాచ ప్రసాద్, రాంరెడ్డి, నాగిరెడ్డి, షర్ఫోద్దీన్, అయిలయ్య, పాచిల్ల సత్తయ్య, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

కస్తూరి లక్ష్మీనారాయణకు సన్మానం



కస్తూరి లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న నిర్వాహకులు

భువనగిరి రూరల్ : ప్రముఖ కవి జక్కని వెంకటరాజం రచించిన ఐతరేయ ప్రశ్నోపనిషత్తులు గ్రంథాన్ని ఆదివారం కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఎలబాక గ్రామంలో ఆవిష్కరించారు. గ్రంథాన్ని జిల్లాకు చెందిన సంఘ సేవకులు, కవి, రచయిత డాక్టర్ కస్తూరి లక్ష్మి నారాయణ ప్రేమలత దంపతులకు అంకితం చేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవి ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య మసన చెన్నప్ప, గ్రంథావిష్కర్త సత్యానంద స్వామి, జాతీయ, అంతర్జాతీయ రచయిత డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్, సాహితీవేత్త వేమన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ సభావేదిక ఆవరణలో ఆదివారం హైదరాబాద్‌లోని నీలమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు స్నేహ, మల్లిక, క్యాంప్ ఇన్‌చార్జ్ భరత్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా అంజయ్య

వలిగొండ : ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గొల్లెపల్లికి చెందిన జోగు అంజయ్యను నియమిస్తూ ఆదివారం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్, పటోళ్ల సురేందర్ రెడ్డి, జ్యోతి రెడ్డి, శ్యామల, యాదిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల మాజీ అధ్యక్షుడు పాశం చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి పాశం నర్సింహా రెడ్డి మృతి చెందాడు. పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం నర్సిహా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరీదీప్‌రెడ్డి సహకారంతో రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత, యాస ఇంద్రారెడ్డి, నాతి రాజు, రచ్చ పల్లవి, ఎలందర్, ఎండీ అజీమోద్దీన్, గర్దాసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన నల్లగొండ భిక్షపతి ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంగి రాజు, ఉపేందర్, మురుగు చంద్రశేఖర్, నల్లగొండ కృష్ణ, శ్రీపతి ఎల్లయ్య, నల్లగొండ బాలనర్సింహ, కీసరి అనిల్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రానికి చెందిన హరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 1992 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

ఆత్మకూరు(ఎం): పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం పలువురు కలిశారు . ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మదార్ గౌడ్, ఉప్పలయ్య, ఎద్దు వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

తీరనున్న తాగునీటి సమస్య

- మోత్కూరు మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం అమలు
- రూ.12 కోట్లు మంజూరు
- కొనసాగుతున్న ట్యాంకుల నిర్మాణం



మోత్కూరు జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాల్టీలో తాగునీటి ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అమృత్ 2.0 పథకం కింద 2050 సంవత్సరం వరకు తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు ప్రణాళికలు చేపట్టారు. ఇందుకోసం రూ.12 కోట్లు మంజూరయ్యాయి. ట్యాంకు నిర్మాణ పనులకు గత నెల 24న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో 800 కేఎల్ సామర్థ్యంతో ట్యాంక్ నిర్మిస్తున్నారు. ఆరె నెలల్లో రెండు ట్యాంకుల నిర్మాణం పనుల వరకు పూర్తి చేయాలనే లక్ష్యంతో కాంట్రాక్టర్ పనులు చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 5,089 కుటుంబాలు ఉండగా 3,880 వరకు నల్లా కనెక్షన్లు ఉన్నాయి.1210 కి.మీటర్ల మేర పైపులైన్లు వేసి మరో వెయ్యి నల్లా కనెక్షన్లు ఇంటింటికీ ఇవ్వనున్నారు. అమృత్ 2.0లో వాటర్ ట్యాంక్ నిర్మాణం అనంతరం ఐదేళ్ల వరకు వాటి నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్ చేస్తారు. ఈ పథకం అమలు కానుండటంతో మున్సిపల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భారీ ట్యాంకులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాల్లో రూ.12 కోట్ల వ్యయంతో భారీ ట్యాంకులు నిర్మిస్తున్నారు. పాఠశాల స్థలంలో ఇప్పటికే మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించారు. విద్యా సంస్థల స్థలాల్లో భారీ ట్యాంకులు నిర్మించనుండటంతో పలు వర్గాల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది.

30 ఏళ్ల వరకు తాగు నీటి కొరత రాదు



మున్సిపాలిటీ ప్రజలకు సుమారు 30 ఏళ్ల వరకు తాగు నీటి సమస్య ఏర్పడదు. ఈ పథకాన్ని ఆ విధంగా ప్రణాళిక తయారు చేయబడింది. అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. భారీ వాటర్ ట్యాంకులు నిర్మించనున్నారు. పలు చోట్ల స్థలాలు పరిశీలించిన ప్పటికీ ట్యాంకుల నిర్మాణానికి అనుకూలంగా లేదు. పాఠశాల, కళాశాల స్థలాల్లో తప్పనిసరి ట్యాంకులు నిర్మించాల్సి వస్తుంది.

–శ్రీకాంత్, మోత్కూరు మున్సిపల్ కమిషనర్

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



మోత్కూరు : పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద సోమవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు పరిశీలించారు. నిమజ్జనాలు నిర్వహించనున్న చెరువు వద్ద బాంబ్ స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. గజ ఈతగాళ్లను, ఫైర్ ఇంజన్‌ను అందుబాటులో ఉంచారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురం చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం సీఐ మన్మథకుమార్ పరిశీలించారు. రాత్రివేళ్లలో నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని శివారు ప్రాంత గ్రామాల ప్రజలు నిమజ్జనానికి మల్కాపురం చెరువుకు తీసుకురావాలని సూచించారు. నిమజ్జనానికి మద్యం తాగి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా నగేశ్

వలిగొండ : మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడిగా వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమల్ల నగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పుర్మ అంజయ్య, బుంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కాశమల్ల శేఖర్, కోశాధికారిగా చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా కట్ట సురేష్, వలమాల భిక్షపతి, సాంస్కృతిక కార్యదర్శిగా కూచిమల్ల కుమార్, క్రీడల కార్యదర్శిగా వీసం కృష్ణ, కట్ట యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, నీలం నరేందర్, కూచిమల్ల సుధాకర్, మహేందర్, సంగిశెట్టి రమేష్, సంగిశెట్టి విజయ్ కుమార్, రత్నయ్య సుందరయ్య, స్వామి, రాము, శ్రావణ్, నరసింహ, నీలం నరేష్, దానయ్య, నరసింహ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం



ఆలేరురూరల్ : సభ్యత్వ నమోదులో పాల్గొన్న జగన్ మోహన్‌రెడ్డి



భువనగిరి : సభ్యత్వాన్ని అందజేస్తున్న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా

ఆలేరురూరల్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో నిర్వహించిన ఆపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి, అంకిరెడ్డి శ్రీను, బోగ శ్రీనివాస్, కుమ్మరిండ్ల లక్ష్మి, కృష్ణ, తేరాల శంకర్, ప్రశాంత్, సరేందర్‌రెడ్డి, భాస్కర్, రాజు, కిషన్, మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్నివర్గాలకు మేలు

భువనగిరి : ప్రపంచంలోనే అత్యధికంగా కార్యకర్తలు కలిగిన పార్టీగా బీజేపీ అగ్రస్థానంలో ఉందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అన్నారు. ఆదివారం పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ మాయ దశరథ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, శ్యాం సుందర్‌రెడ్డి, జిల్లా సభ్యత్వ సహాప్రముఖ్ సుర్వి లావణ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, సీనియర్ నాయకులు చిట్టి ప్రోలు శ్రీధర్, యాట వెంకటేష్, రాళ్లబండి కృష్ణాచారి,రమేష్, బాలశంకర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురంలో..

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆపార్టీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ పట్నం శ్రీనివాస్, సభ్యత్వ నమోదు ప్రముఖ్ వడ్డెబోయిన వెంకటేశం , మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనీల్ గౌడ్, నాగు వినోద్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, మట్ట అంజనేయులు గౌడ్, బూర్గు మణికంఠ, సురేష్ గౌడ్, నగేష్, శ్రీకాంత్, గణేష్, మహేష్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు పండుగలా జరగాలి

యాదగిరిగుట్ట రూరల్: బీజేపీ సభ్యత్వ నమోదు పండుగలా జరగాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేములు నరేష్ అన్నారు. మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, కార్యదర్శి కాదూరి అచ్చయ్య, గజం సంతోష్, శ్రీకాంత్, ఉదయ్, మనోహర్, స్వామి, ప్రసాద్, పోశెట్టి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బీజేపీతోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేలా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలన్నారు. బూత్ అధ్యక్షుడు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్యగౌడ్, మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, మాజీ ఎంపీటీసీ పంతంగి లక్ష్మణ్‌రావు, మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, దాసోజు భిక్షమాచారి, బుచ్చయ్య, కడారి అయిలయ్య, పర్నె అంజిరెడ్డి, కొండాపురం దుర్గయ్య, పల్లె వెంకట్‌రెడ్డి, కడారి కల్పన, పంతంగి ఉమాదేవి, పంతంగి రంజిత్‌కుమార్, బాతరాజు గణేష్, లింగస్వామి, శివశంకర్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

ఆత్మకూరు(ఎం): బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు మండలంలో 8వేల సభ్యత్వాలను పూర్తి చేయించి రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బొట్టు కృష్ణయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, బండారి సత్యనారాయణ, మేడి సాగర్, శివలింగం, రాగటి మత్స్యగిరి, లోడి వెంకటయ్య, శెట్టిపల్లి కుమార్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



భువనగిరి : ఆర్‌బీనగర్‌లో నెలకొల్పిన గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట : గణనాథుడికి పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరురూరల్ : మైత్రికాలనీలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : హోమం నిర్వహిస్తున్న భక్తులు

భువనగిరి: పట్టణంలోని హనుమాన్‌వాడలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద ఆదివారం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్లురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గంజ్ ఏరియాలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేషుడి వద్ద నిర్వాహకులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ నేతాజీ యువజనం సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయదశరథలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓంకార్ ఆశ్రమం కాలనీలో ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సామూహిక సర్వ దోష నవ మహాగణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద ఆదివారం సావన్‌కార్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, సావన్‌కార్ రామకిషన్,సావన్‌కార్ వెంకటేష్, సంతోష్, జహంగీర్, సాయికుమార్, కార్తీక్ సాయి, ఎలిమినేటి సురేష్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, జిట్ట శ్రీకాంత్ రెడ్డి, వాసగోని సాయి, మండడి సురేష్ రెడ్డి, సాయి, కల్లె రాజు, శివారెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలో మైత్రి కాలనీలో మైత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద ఆదివారం కుంకుమార్చన, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, రమేష్, లత, సుమతి, కమల, రేణుక, సింధు, జ్యోతి, సంధ్య, అంజలి, మంగ, సుజాత పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్‌బీనగర్‌లో ఉప్పలమ్మ ఆలయం వద్ద రవీంద్రభారతీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక గణనాథుడి వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి, తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు ఎడమ పవన్, సతీష్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలోని యాదగిరిపల్లిలో నెలకొల్పిన పలు గణనాథుల వద్ద ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని యువజన జేఏసీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపయ్య వద్ద కౌన్సిలర్ కర్నాటి రవీందర్, కర్నాటి నర్సింహులు ఆదివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుండు మధు, భోగ కిరణ్‌కుమార్, భోగ మధు, వలందాస్ అమరేందర్, గంజి రాజు, సబ్బగాని అశోక్ పాల్గొన్నారు. అలాగే శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో అభినవ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద రుద్ర బాలాజు, విడెం విష్ణు, భోగ కిరణ్, జోగు లక్ష్మీనారాయణ మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యనారాయణ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, నరేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలో వార్డు కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్ఐ డి.నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత పెట్రోల్ బంక్ వద్ద నెలకొల్పిన గణపయ్య మున్సిపల్ చైర్‌పర్సన్, ఎస్ఐ నాగరాజు పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చౌటుప్పల్ : వినాయక నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని పలు గణేశ్ మండపాల వద్ద హోమం నిర్వహించి అన్నదానం చేశారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నెలకొల్పిన గణ నాథుడి వద్ద ఆదివారం పూజలు నిర్వహించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద ఆదివారం దివ్యాంగులు, వృద్ధులకు ఎస్ఐ జగన్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. పలుచోట్ల గణేష్ శోభాయాత్రలను నిర్వహించారు.

గుండాల : మండలంలోని వెల్మజాల, మాసాన్‌పల్లి, గుండాల, నూనెగూడెం గ్రామాల్లో నెలకొల్పిన గణనాథుల వద్ద ఆదివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, కృష్ణారెడ్డి, ఎండీ షర్ఫోద్దీన్, దేవనబోయిన ఐలయ్య, దారా సైదులు, రాంరెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, రాజరత్నం, సత్తయ్య, వెంకన్న, హరీష్‌రెడ్డి, దాచ ప్రసాద్, వేణుగోపాల్, యాదగిరి, ఎ.నాగిరెడ్డి, పరశురాములు, బండి ఎల్లయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు పలుగ్రామాల్లో నెలకొల్పిన గణనాథుల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య , కురుమసంఘం ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించి అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కొంపల్లి విజయానందం, ఉప్పు ఈశ్వరయ్య, కొంపల్లి సుదేష్, తమ్మిశెట్టి సందీప్‌కుమార్, ఉప్పు ప్రకాష్, నోముల లింగస్వామి, శివకుమార్, శ్రవన్, బెడిద శేఖర్, కొండ వెంకటేష్, మధుసూదన్, నవీన్, శ్రీనివాస్, రంగా రవిందర్, డోగిపర్తి సుభాష్, కైలాసం, కృష్ణమూర్తి, సుధాకర్, వెంకటేష్, సత్తయ్య, చిందం బాలరాజు, మధు, మహేష్, బెడిద లింగస్వామి, జమ్మి నరేష్ పాల్గొన్నారు.



భువనగిరి : గణేశ్ మండపం వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు



మోత్కూరు : అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కవిత, నాయకులు



గుండాల : వెల్మజాలలో అన్నదానం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆత్మకూరు(ఎం) : రామలింగేశ్వర ఆలయంలో నెలకొల్పిన గణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్యురాలు శ్వేతప్రియాంక



భూదాన్‌పోచంపల్లి : యువజన జేఏసీ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



భువనగిరి : గణనాథుడికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



భువనగిరి : ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రామన్నపేట : గాంధీ చౌరస్తాలో నెలకొల్పిన గణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు

జిట్టా బాలకృష్ణారెడ్డికి ఘన నివాళి



భూదాన్‌పోచంపల్లి : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



భువనగిరి : జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హరిశంకర్‌గౌడ్

భువనగిరి : జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన జిట్టా బాలకృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్ హాజరై జిట్టా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిట్టా కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు.

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్థానిక నేతాజీ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొమ్ము భానుచందర్, చిక్క కృష్ణ, బాలెం రామకృష్ణ, రామిడి యాదిరెడ్డి, మేకల చొక్కారెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, చింతల రామకృష్ణ, రామిడి నరేందర్‌రెడ్డి, సరసాని నర్సిరెడ్డి, కల్యారి శ్రీకాంత్, వంగేటి జంగారెడ్డి, నారి రాజేందర్, మీసాల నర్సింహ, తంతరపల్లి వెంకటేశ్, కె. మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామంలో జిట్టా బాలకృష్ణా రెడ్డి అభిమాని ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎలగందుల రవీందర్, అచ్చయ్య, సాయిని నాగేష్, కాడిగళ్ల దేవేందర్, నర్సింహ, మొగిలిచర్ల యాదయ్య, అంజనేయులు, రమేష్, దస్తగిరి, ఏర్పుల గంగయ్య, కిష్టయ్య, బండ సందయ్య, మంటిపల్లి వీరయ్య, పాల్వాయి శేఖర్, యాదగిరి, ఎండీ హాజమియా, లచ్చయ్య, బత్తుల శ్రీను, బచ్చ ఎల్లయ్య, జంగం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి రూరల్ : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని బస్వాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ముదిగొండ జమ్మయ్య, దుర్గపతి గౌరయ్య, వర్రె నర్సయ్యల స్థూపాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉడత రాఘవులు, శాఖ కార్యదర్శి చిక్క భిక్షపతి, సాల పెంటయ్య, నోముల ఐలయ్య, మర్రి నర్సయ్య, మచ్చ వెంకటయ్య, పిట్టల మల్లేశ్, మదిగొండ జమ్ములు, నరాల చంద్రయ్య, నరాల వెంకటేశ్, బోల్ల సిద్దులు, ఉడుత రాజు, మునునూరి చంద్రశేఖర్, ఏనుగు మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎల్లంకి శ్రీనివాస్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో ఆదివారం ఎల్లంకి శ్రీనివాస్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, సుర్వి నరసింహ, బద్దుల పెంటయ్య, పల్లె సత్తిరెడ్డి, భీమనపల్లి గాలయ్య, గుండు నరసింహ, కొత్త కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

మోత్కూరు : మండలంలోనిఇ పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ, పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని కండ్రిగ గ్రామంలోని వరదబాధితులకు చేయూతనందించారు. ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో వరదబాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాతృదేవోభవ, పితృదేవోభవ వ్యవస్థాపక అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.